## రాష్ట్ర సరిహద్దులో పోలీసు చెక్‌పోస్టు ఏర్పాటు

**నాగల్‌గిద్ద, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామ శివారులో తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గురువారం పోలీసులు పోలీసు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. కర్ణాటకలో ఈ నెల 10వ తారీఖున శాసన సభ ఎన్నికలు నిర్వహిస్తున్నందున ఎక్సైజ్ సి రజిత నాగల్‌గిద్ద పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. అటుగా వెళుతున్న వాహనాలు పోలీసులు తనిఖీ నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు సురేందర్, బెనర్జీ విశ్వనాథ్, ఎఎస్ఐ సదానంద్ తదితరులు పాల్గొన్నారు.


చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసుల దృశ్యం



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి మిల్లులకు తరలించాలి : డిఆర్డీఓ

**బెజ్జంకి, మే 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు రేగులపల్లి, గాగిల్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం డిఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే నర్సరీలు సందర్శించి మొక్కల పెంపకంపై హర్షం వ్యక్తం చేశారు. ఎంపిడివో దమ్మని రాము, సర్పంచ్ అన్నాడి సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి మల్లేశం, ఏపీవో నవీన్‌కుమార్,టెక్నికల్ అ సిస్టెంట్ జహంగీర్, నరేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి


పోలీసు చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్‌పి రమణకుమార్

## రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసు చెక్ పోస్టుల ఏర్పాటు

**జహీరాబాద్, మే 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని రాష్ట్ర సరిహద్దులో గురువారం పోలీసు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. కర్ణాటకలో ఈ నెల 10న శాసన సభ ఎన్నికలు జరగనున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు జహీరాబాద్ డిఎస్‌పి రఘు పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను జిల్లా ఎస్‌పి యం రమణకుమార్ తనికీ చేసి బాధ్యులకు పలు సూచనలు చేసినట్లు వివరించారు. కర్ణాటకలోని ఎన్నికలను పురస్కరించుకుని కర్ణాటకలోని జిల్లా కేంద్రమైన బీదర్ పట్టణంలో బీదర్ కలెక్టర్ గోవిందారెడ్డి, జిల్లా ఎస్‌పి చెన్నబసవయ్యలతో ఎస్‌పి సమావేశం అయ్యారన్నారు. ఎన్నికలను పురస్కరించుకుని సరిహద్దులోని గ్రామాల నుంచి బోగస్ ఓటర్లు సరిహద్దులు దాటకుండా చూసుకోవాలని, రెండు రాష్ట్రాలు (తెలంగాణ, కర్ణాటక)లకు సంబంధించిన నేరస్తుల వివరాల ఏర్పాటుపై చర్చించారన్నారు. కార్యక్రమంలో బీదర్ అడిషనల్ ఎస్‌పి, జహీరాబాద్ డిఎస్‌పి రఘులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**డిసిసి ఓబిసి సెల్ చైర్మన్ సూర్యచంద్రవర్మ**


ఆందోళనకు సంఘీభావ ం ప్రకటిస్తున్న సూర్యచంద్రవర్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసులను రెగ్యులరైజ్ (కమబద్దీకరణ) చేసే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అన్నారు. జిల్లా కలెక్టరేట్ అవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన అందోళనకు గురువారం ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 9350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ సర్వీసును క్రమబద్దీకరణ చేయాలని అందోళన చేస్తున్న సిఎం కెసిఆర్ పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వా నిర్వాహకం వలన అనేక గ్రామాల్లో సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక చేసిన అప్పులు తీర్చలేక అత్మహత్యలకు ఒడిగడుతున్నారని వాపోయారు. జూనియర్ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించకుంటే కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అందోళనలు చేపడుతామన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలకు అవకాశం ఇవ్వలన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి ఉద్యమానికి పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాయిని నర్సింహ్మారెడ్డి, సామల సంతోష్, జంగోని శ్రీనివాస్‌గౌడ్, మిద్దె ప్రసాద్,గొడుగు దిలీప్, మోతే శంకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి కళ్యాణ మహోత్సవం

**గజ్వేల్, మే 4 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం దిలాల్‌పూర్‌లోని స్వయంభూ శ్రీ లక్ష్మినృసింహ్మాస్వామి క్షేత్రంలో గురువారం స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కళ్యాణ వేదికపైకి సతీసమేతులైన శ్రీ స్వామి వారిని వేద పండితుల మంత్రోశ్చరణలు, భక్తజనుల జయ జయ ద్వానాల మధ్య అధీష్టింపజేశారు. అనంతరం ఎదుర్కోలు మహోత్సవం, జిలకరబెల్లం, మాంగళ్య ధారణ, ఒడిబియ్యం సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మొదటగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలతో పాటు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము నిర్వహించారు. అనంతరం వేడుకలకు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. కాగా ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశంగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, సర్పంచ్ దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేశంగుప్త, రవీందర్‌రెడ్డి, అమృత్‌రెడ్డి, నిర్వాహకులు తిరుమల రఘునాథ్, యజ్ఞచార్యులు, అభిషేకాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


స్వామివారిని దర్శించుకుంటున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు

## ఈ నెలాఖరులోగా డబుల్ ఇళ్ల నిర్మాణలు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు ఆదేశాలు**


డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ రాజర్షిషా

**నర్సాపూర్, మే 4.ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ లను ఆదేశించారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తో కలిసి నర్సాపూర్ మున్సిపాలిటీలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణ పురోగతి పనులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ నర్సాపూర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ సముదాయంలో మొత్తం 252 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలోపనులు చివరి దశకు చేరుకోగా మిగిలిన చిన్నచిన్న పనులు కిటికీలు, ఎలక్ట్రిఫి కేషన్, పెయింటింగ్, ప్లబింగ్ వంటి పనులు మిగిలి పోగా ఈచిన్నచిన్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తు మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు పరిసర ప్రాంతాలను చదును చేసి ప్రారంబోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో పాటు అదికారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో పాటు పంచాయతీ రాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్,మండల తహాశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, పంచాయతీ డిఈఈ రాధికాలక్ష్మి, కాంట్రాక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**పెద్దశంకరంపేట, మే4 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కమలాపూర్, శివ్వాయిపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో, పట్టణంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కొనుగోలు కేంద్రాల్లోనే లభిస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.2060, సాధారణ రకం క్వింటాల్‌కు రూ.2040 పొందాలని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. అన్నధాతల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు యాదుల్ హుస్సేన్, నాయకులు ఆర్ఎన్. సంతోష్‌కుమార్, మాణిక్‌రెడ్డి, పున్నయ్య, సీఈవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులందరికీ మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, మే4 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రోగులందరికీ మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులతో అన్ని సౌకర్యాలు కల్పించిందని, ఆ సేవలు రోగులకు అందేలా వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా వైద్యాధికారులకు సూచించారు. రోగులను ప్రేమ, ఆప్యాయతతో పలకరిస్తూ వైద్యం అందించాలని, అదే వారిలో సగం ధైర్యం వస్తుందని అన్నారు. గురు వారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ వార్డులను, ల్యాబ్‌లను, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించా రు. థియేటర్‌లో ఆపరేషన్‌కు కావలసిన అన్ని ఎక్విప్ మెంట్ మంచి కండిషన్‌లో ఉండాలని, సాంకేతిక సిబ్బంది సకాలంలో వచ్చేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించి ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి ఏ జబ్బు ఉంది, వైద్యులు సమయానికి వచ్చి పరీక్షిస్తున్నారా, నర్సు లు ఇంజెక్షన్, మందులు టైమ్‌కు అందిస్తున్నారా, ఇప్పుడు ఎలా ఉంది, టిఫిన్ ఇస్తున్నారా అని వివరాలు అడుగుతూ పేషంట్ కేస్ షీట్లను పరిశీలించారు. కొందరు రోగులకు అల్పాహారం అందకపోవడం పట్ల నర్సులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెనూ ప్రకారం రోగులకు అల్పాహారం, భోజనం అందించాలని, ఇందుకు సంబంధించి ప్రతి వార్డులో డైట్ మెనూ ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. ఎల్లప్పుడూ వార్డులు, శౌచాలయాలు పరిశుభ్రంగా ఉండేలా ర్యాండమ్‌గా పర్యవేక్షిస్తుండాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాత డయాలసిస్ సెంటర్ భవనాన్ని తక్షణమే డిస్మెంటల్ చేయుటకు ప్రతిపాదనలు పంపవలసిందిగా ఆదేశించారు.

వర్షాకాలం వచ్చే జూన్‌లోపు వాటర్ వాటర్ లీకేజీలను అరికట్టాలన్నారు. ఆసుపత్రి మొదటి అంతస్తులో చిన్న పిల్లలకు వైద్యం అందించుటకు నిర్మించబోయే ఎర్లీ డిటెక్షన్ సెంటర్ ప్రాంతాన్ని సందర్శించి వెంటనే టెండర్లు ఆహ్వానించి పనులు మొదలు పెట్టాలని టీఎస్ఎండీసీ ఈఈ రవీందర్‌రెడ్డికి సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చందునాయక్, ఈఈ రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రామాయంపేట సహకార సంఘం డైరెక్టర్‌పై అనర్హతవేటు

**ఆదేశాలు జారీ చేసిన డీసీవో**


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం

**రామాయంపేట, మే 4, ప్రభాతవార్త ః** రామాయంపేట సహకార సంఘం పాలక వర్గంలో మూడవ వార్డు డైరెక్టర్‌గా కొనసాగుతున్న దేవుని నర్సింలుపై జిల్లా అధికారులు అనర్హత వేటు వేశారు. వివరాలను రామాయంపేట పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం గురువారం నాడు విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు. సొసైటీ డైరెక్టర్ దేవుని నర్సింలుకు ముగ్గురు పిల్లలు ఉన్నందున 196 డిఏసీ ఆర్‌సి నంబర్ 1237/2021-సి తేది 29-4-2023 నాడు మెదక్ జిల్లా కోఆపరేటివ్ అధికారి కరుణ స్థానిక చైర్మెన్ బాదె చంద్రంకు తెలియజేశారు. దీని ఆధారంగా చేసుకొని ఆయన పాలకవర్గం అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి సభ్యులందరితో చర్చించిన మీదట డైరెక్టర్‌గా కొనసాగుతున్న దేవుని నర్సింలును తొలగిస్తూ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు. ఈరోజు నుండి తొలంగించబడ్డ దేవుని నర్సింలుకు సంఘంతో ఎలాంటి సంబంధం ఉండబోదని బాదె చంద్రం వెల్లడించారు. సంఘం ఉపాధ్యక్షురాలు బక్క న్నగారి సులోచన, డైరెక్టర్‌లు పరిపాటి సుధాకర్‌రెడ్డి, లద్ద నిర్మల, ఊడెం లక్ష్మారెడ్డి, హెచ్. భాగ్యలక్ష్మి, రమావత్ లక్ష్మి పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన మమ్మల్ని ఆదుకోవాలి

**లేదంటే ఆత్మహత్యలే శరణ్యం**
**తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన.. రాస్తారోకో**
**తహశీల్దార్, వ్యవసాయాధికారి హామీతో శాంతించిన రైతులు**

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 4, ప్రభాతవార్త ః** అకాల వర్షం మా పాలిట శాపంగా మారిందని, నిలువునా మునిగిన మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే మాకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆందోళనకు దిగారు. ఆరుగాలం కష్టించి పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలతో నీటిపాలవడంతో మొలకెత్తిన ధాన్యంతోనే అన్నదాతలు రోడెక్కారు. రామాయంపేట మండల పరిధిలోని ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన రైతులు గురువారం నాడు ఆందోళన చేపట్టారు. రామాయంపేట-దౌల్తాబాద్ రోడ్డుపై మొలకెత్తిన ధాన్యంతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు కోసే సమయంలోనే వర్షాలు పడి తీవ్రంగా నష్టపోయామన్నారు. ఏదో రకంగా కోతలు కోసి ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు చేద్దామన్నా తరచూ కురుస్తున్న వర్షాలకు అవి సైతం తడిసిముద్దవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు తమ ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రంలో వేగవంతం పెంచి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు రోడ్డుపై బైఠాయించడంతో ఆరోడ్డులో వెళ్తున్న వాహనాలు ఇరువైపులా నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న రామాయంపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రైతులు వినకపోవడంతో రామాయంపేట తహశీల్దార్ మన్నన్, మండల వ్యవసాయ అధికారి రాజనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని, రైతులకు నచ్చజెప్పి కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడం తో రైతులు శాంతించి, రాస్తారోకో విరమించారు.


తడిసిన ధాన్యంతో రోడ్డుపై బైఠాయించిన రైతులు

## బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

**ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి**

**నర్సాపూర్, మే 4.ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందని రైతులు అధైర్య పడవద్దని ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి వరిధాన్యం కల్లాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు వరిధాన్యం తడిస్తే అధైర్యపడవద్దని కొనుగోలు కేంద్రాల ద్వార చివరి గింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ముఖ్య మంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతి అని పేర్కొంటు రైతులకు ఎల్లప్పుడు ఆయన న్యాయం చేస్తాడని గుర్తు చేశారు.ఇతర పార్టీల నాయకులు పనికి రాని మాటలు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనిఅన్నారు. ప్రకృతి సహకరించక కొనుగోలు ప్రక్రియ కొంత ఆలస్యం అయ్యిందని అన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అధికారులు ఇప్పటికే గ్రామగ్రమాలు తిరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారని అన్నారు. అదేవిదంగా పంటల నష్టం నివేదికలను ప్రభుత్వానికి అందజేయాలని ఆయన వ్యవసాయాదికారులను ఆదేశించినట్లు తెలిపారు. నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, వైస్ ఎంపి పి వెంకటనర్సింగరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మాజీపిఏసిఎస్ చైర్మన్ సత్యాగౌడ్ ఏపిఎం గౌరిశంకర్ రైతులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి



## వెంకట్రావు పేట గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం

**తలకొండపల్లి మే4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ గాజుల అశోక్ ,తోట పాండు రంగయ్య,బిద్దుల విష్ణు,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,ఎంపిటిసి సరిత గణేష్ గుప్తా,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు,ఎస్ఎంసి చైర్మన్ రమేష్ రాములు,డాక్టర్లు ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డిని పరామర్శించిన జడ్పిటిసి వెంకటేష్



లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న జడ్పిటిసి వెంకటేష్

**తలకొండపల్లి మే4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ హస్పిటల్‌కి వెళ్లి లక్ష్మారెడ్డిని పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి తన ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేశారు.

## పద్మ నరసింహాపై కేసు నమోదు చేయాలి

**తలకొండపల్లి మే4,ప్రభాతవార్త :** తలకొండపల్లికి చెందిన సీనియర్ నాయకులు ప్రజానేత తుమ్మ నరసింహాపై పద్మ నరసింహ్మా అనే వ్యక్తిభూమి వివాదంలో కులం పేరుతో దూషించి చేయి చేసుకోవడంతో ఈ విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు రావుల శ్రీనివాసులు తలకొండపల్లి చేరుకుని తుమ్మ నరసింహను పరామర్శించి కొంతమంది తలకొండపల్లి మాల పెద్దలతో కలిసి పోలీస్ స్టేషన్ ఎస్సైకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై సానూకులంగా స్పందించి నరసింహాను పిలిపించి ఖచ్చితంగా అట్రాసీటి కేసు నమోదు చేస్తామని మాట ఇచ్చారు. లేని పక్షంలో కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని రావుల శ్రీనివాసులు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు వినతి పత్రం అంజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**కడ్తాల్, మే 4 ప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట డివిజన్ స్థాయిలో కడ్తాల్, కందుకూరు, తలకొండ పల్లి, ఆమన్‌గల్, మహేశ్వరం మండలాల జూనియర్ పంచాయతీ కార్య దర్శులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, వారి సమస్యల పరిష్కారం ఖచ్చితంగా జరుగుతుందని, తెరాస ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉందని అన్నారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్త పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ధర్మసాయి మందిరం

### -అన్న ప్రసాద వితరణ



ధర్మసాయి మందిరంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**శంషాబాద్ మే4,ప్రభాతవార్త :** శంషాబాద్ పట్టణంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది. శంషాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాలతో పాటు దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు బాబా దర్శనాన్ని చేసుకుని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ధర్మగిరి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ ధరణి మాత,ఆలయ ట్రస్ట్ శివ సాయి దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచపక్ష పరమాన్నాలతో భోజనాలు వడ్డించడం భక్తులు కడుపునిండా భోజనం చేసి అన్నదాతలను దీవించారు. ఆలయ ప్రాంగణంలో ప్రతి రోజు భక్తుల కోసం అన్నదాన వితరణ చేయడం జరుగుతుందని శివసాయి దత్త తెలిపారు. భక్తులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## వైభవంగా అభయాంజనేయస్వామి వార్షిక మహోత్సవం

**ఆమనగల్లు, మే04, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలోని గంగా భవాని కాలనీలో కొలువుదీరిన అభయాంజనేయస్వామి ఆలయ 8వ వార్షిక మహోత్సవ కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ఆలయంలో వార్షిక ప్రత్యేక పూజలు, భజనలు, కీర్తనలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. వార్షిక మహోత్సవ కార్యక్రమంతో ఆలయ పరిసరాలు భక్తులతో రద్దీగా దర్శనం ఇచ్చాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ నేతృత్వంలో వార్షిక మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కావలసిన అన్ని వసతులతోపాటు ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. స్వామివారికి సుప్రభాతం, ధ్వజారోహణం, అభిషేకం వంటి ప్రత్యేక కార్యక్రమాలతో పరిసరల ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. కార్యక్రమంలో సంఘ సేవకులు పాపిశెట్టి రాము, ఉపాధ్యక్షుడు మస్న సత్యనారాయణ, సాయికుమార్, గుండు బాల్‌లింగం,భీమనపల్లి సుధాకర్, సత్తయ్య, అప్పం శివ, బిట్టి ఎల్లయ్య, మస్న గిరి, మస్న మురళీధర్(అప్పి) పెద్దయ్య, దువ్వ పరమేశ్, ఎంగలి ప్రసాద్, వి. సాయిలు, వెంకటేశ్, మస్న వెంకటయ్య, ఆకుల వినోద్, ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు,

# ప్రైవేటు ఆసుపత్రి ఎదుట బాధితుల ఆందోళన

**ఆమనగల్లు, మే4, ప్రభాతవార్త:**

కడుపు నొప్పితో బాధపడుతున్న యువకుడు మరణానికి వైద్యులే కారణమంటూ గురువారం మృతుని కుటుంబీకులు, బంధువులు, గ్రామస్థులు కలిసి ప్రైవేటు ఆసుపత్రి ఎదుట ఆంధోళన చేపట్టారు. మరణానికి కారణమైన వ్యక్తులను అరెస్టు చేయాలని, ఆసుపత్రి వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ యువకుడి మృతదేహాన్ని ఆసుపత్రి ఎదుట పెట్టి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకుని ఆంధోళనకారులను నచ్చజెప్పడంతో ఆంధోళన కారులు శాంతించగా మృతుని తండ్రి అశోక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఆమనగల్లు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వివరాలలోకి వెళితే... కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థుల కథనం ప్రకారం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మాధు అశోక్‌రెడ్డి కుమారుడు మాధు నరేశ్‌రెడ్డి (25) కడుపు నొప్పితో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఈనెల 2న ఆమనగల్లు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు నరేశ్ అపెండెక్స్‌తో బాధపడుతున్నారని వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో అదేరోజు రాత్రి ఆపరేషన్ మొదలు పెట్టగా నరేశ్ పరిస్థితి విషమంగా మారడంతో గుర్తించిన వైద్యులు వెంటనే హైదరాబాద్ తరలించి అక్కడ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగానే ఉండగా, వెంటనే మరో ఆసుపత్రికి తరలించగా గురువారం తెల్లవారుజామున కన్నుమూశాడన్నారు. కాగా నరేశ్ మృతికి ఆమనగల్లు ప్రైవేటు ఆసుపత్రి వైద్యులే కారణమంటూ ఆసుపత్రి ఎదుట కుటుంబీకులు, బంధువులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆంధోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సుందరయ్య, పోలీసు బృందం అక్కడకి చేరుకుని ఆంధోళనకారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా వారు ఘటనకు కారణమైన వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధోళనను మరింత ఉధృతం చేశారు. సిఐ జాల ఉపేందర్ వచ్చి మరోసారి ఆంధోళనకారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో కాస్త శాంతించారు. ఆంధోళనకారులు కొద్దిసేపు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై భైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టడంతో రహదారిపై వాహనాలు బారులు తీరి నిలిచిపోయాయి. పోలీసులు మరోసారి సర్దిచెప్పడంతో ఆంధోళనకారులు వెనక్కి తగ్గి పోయారు. చివరకు మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుందరయ్య తెలిపారు.



ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

## మంత్రి సబితారెడ్డి చొరవతో మహేశ్వరం నియోజకవర్గం అబివృద్ధి : జెడ్పిటిసి జంగారెడ్డి

**కందుకూరు, మే 4, ప్రభాతవార్త:**

మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాలలో ప్రగతి పధాన దూసుకుపోతుందని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఒక విజన్‌ఉన్న నాయకురాలన్నారు. మంత్రి నాయకత్వంలో ఇప్పటివరకు వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కింద రూ 12563 కోట్ల నిదులు నియోజకవర్గానికి వచ్చాయన్నారు. ప్రధానంగా రైతుల సంక్షేమం తోపాటు పరిశ్రమల అభివృద్ధికి రోడ్ల అబివృద్ధికి ఉపాధి కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. వాటితోపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సభస్టేషన్‌ల ఏర్పాటు, తాగునీటిసరఫరాకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు వస్తున్నాయని కందుకూరు మండలంతో పాటు దాని అనుబంధంగా ఉన్న కడ్తాల, యాచారం, మండలాల పరిదిలో ఏర్పాటు కానున్న హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా సిటి ఏర్పాటు కోసం పెద్దమొత్తంలో భూసేకరణ కార్యక్రమం జరిగిందని అందులో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించడం తోపాటు మంత్రి ప్రత్యేక చొరువతో హెచ్ఎండిఎ వారి నిబందనల ప్రకారం ఏర్పాటు చేసిన వెంచర్‌లో నివేశన స్తలాలను ప్రతి లబ్దిదారునికి అందజేయడం జరుగుతుందన్నారు. ఇదంతా మంత్రి సబితారెడ్డి ప్రత్యేక చొరవకు నిదర్శనమన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో కందుకూరు మండలంలో మంత్రి సహకారంతో జెడ్పిటిసిగా తనవంతు రూ నాలుగున్న కోట్లతొ వివిద అభివృద్ధి కార్యక్రాలను చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందిన మంత్రి సబితారెడ్డి ప్రజలు అండగా ఉంటా రని రాబోయే రోజులలో ఈ ప్రాంతానికి మల్లి మం త్రిగా ఉంటు నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అగ్ర గామిగా నిలుపుతారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చేర్మెన్ సురేందర్‌రెడ్డి, పిఎసి ఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, అయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రూ.25 కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు

- కబ్జాకోరులకు వత్తాసు పలుకుతున్న మున్సిపాలిటీ అధికారులు
- మున్సిపల్ ప్రభుత్వ పది శాతం భూములు హాంఫట్
- హైకోర్టులో ప్రజావాజ్యం వేసిన తెలంగాణ లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్నారం నాగరాజు
- షాద్‌నగర్ మున్సిపల్ స్థలాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్



విలేకరుల సమావేశంలో ఆధారాలు చూపిస్తు వివరిస్తున్న మన్నారం నాగరాజు, తదితరులు

**షాద్‌నగర్, మే 4, (ప్రభాతవార్త) :**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ప్రభుత్వ మున్సిపాలిటీ పరిధిలో గల 5శాతం, 10 శాతం భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని, షాద్‌నగర్ మున్సిపాలిటీలో కొందరు కబ్జాకోరులు బరి తెగించారని ప్రభుత్వ అధికారులు వారిచ్చే తాయిలాలకు ఆశపడి చర్యలు తీసుకోకుండా వదిలేశారని తెలంగాణ లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్నారం నాగరాజు తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం స్థానిక దేవిగ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో మన్నారం నాగరాజు, సమాచార హక్కు చట్టం సామాజిక నేత జంగయ్య, సభ్యులు డి.లక్ష్మణ్, విష్ణు, హరికృష్ణ తదితరులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్నారం నాగరాజు మాట్లాడుతూ... షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి ఏరియాలో ఉన్న బైపాస్ రహదారికి ఆనుకొని ఉన్న మున్సిపల్ స్థలం 3630 గజాల ప్రభుత్వ స్థలాన్ని కొందరు దర్జాగా అక్రమించుకున్నారని ఆయన విమర్శించారు. దాదాపు ఈ స్థలం విలువ 25 కోట్ల రూపాయల విలువ ఉంటుందని అన్నారు. సదరు భూముల విషయానికి సంబంధించి స్థానిక మున్సిపల్‌లో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసుకుంటే ఆ ఫైలు లేదని కొందరు అధికారులు లిఖితపూర్వకంగా చెబుతుండటం సిగ్గుచేటని అన్నారు. గ్రామ పంచాయతీ ఉన్న సమయంలో చేసిన ఐదు శాతం భూములు అదేవిధంగా మున్సిపాలిటీ వచ్చాక జరిగిన 10 శాతం భూములన్ని ప్రస్తుతం కబ్జాలకు గురయ్యాయని వీటిపై మున్సిపల్ అధికారుల పర్యావేక్షణ కరువైందని అన్నారు. గత మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు కూడా ఇందులో అక్రమాలకు పాల్పడట్లు అనుమానాలు ఆయన వ్యక్తం చేశారు. గతంలో చటాన్‌పల్లి వద్ద ఉన్న స్థలానికి సంబంధించి అధికారులను నిలదీస్తే వాటి గురించి చెప్పిన అధికారులు ఆ తర్వాత దానిపై బేరసారాలు కొనసాగించినట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి సదరు అధికారులు రికార్డులను మొత్తం మాయం చేశారని ఆయన ఆరోపించారు. దీనిపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో విచారణ జరిపించి సదరు అధికారులపై చర్యలు కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. దీని వెనుక రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందా...? లేక ప్రజాప్రతినిధులు ఎవరైనా వెనుక ఉన్నారా...? అని ఆయన ప్రశ్నించారు. 25 కోట్ల విలువ చేసే భూమిపై హైకోర్టులో ప్రజావాజ్యం వేసినట్లు ఆయన మీడియాకు వివరించారు. హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్ 12169/2023 ప్రకారం సీనియర్ న్యాయవాది బుచ్చిబాబు ఈ వాజ్యం దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. ఒక గ్రామ పంచాయతీ మున్సిపల్‌లో కలిసినప్పుడు గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులు అన్ని అధికారికి స్వాధీనం చేయాల్సి ఉంటుందని, ఆ రికార్డులు తీసుకున్న అధికారి పేరు కూడా ఇవ్వలేని పరిస్థితిలో మున్సిపాలిటీ ఉన్నట్లు హైకోర్టుకు నివేదించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ రూల్స్ ప్రకారం రికార్డు లేనప్పుడు సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయాల్సిన అవసరం ఉంటుందని, మున్సిపల్ యాక్ట్ ప్రకారం సంబంధిత ఫైలు మాయమైతే సర్వీస్ రికార్డు ప్రకారం పోలీస్‌స్టేషన్‌లో మున్సిపల్ కమీషనర్ ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని కానీ ఇక్కడ మున్సిపల్ కమీషనర్ గతంలో పనిచేసిన వారు ఎవరు ఫిర్యాదు చేయకపోవడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఇదే వ్యవహారంలో విచారణ జరిగితే అనేక భూములు అడ్డగోలుగా అన్యాక్రాంతం చేసినట్లు రూఢీ అవుతుందని అన్నారు. ఐదు శాతం, పది శాతం భూములు మాయంతో పాటు నాలాలు, బఫర్ జోన్లు, గ్రామ కంటాలు కబ్జాలకు గురైతే వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు లేదా...? ప్రజాప్రతినిధులకు సోయ లేదా.... అని ఆయన ప్రశ్నించారు. హైకోర్టులో దాఖలు చేసిన ప్రజావాజ్యంలో నాగరాజు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు షాద్‌నగర్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి అదేవిధంగా సదరు ప్రభుత్వ భూమిలో కబ్జా చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల్లో స్థానిక వ్యాపారి ఆగీర్ అనీల్‌కుమార్, మామిడి జనార్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి తదితరులను బాధ్యులుగా చేస్తూ ఈ వాజ్యం దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. వాజ్యం స్వీకరించిన హైకోర్టు కబ్జాకు గురైన 3630 గజాల స్థలాన్ని విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆయన మీడియాకు వివరించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో పోలీస్‌స్టేషన్లలోనే పోలీసులు సివిల్ సెటిల్మెంట్లు దర్జాగా చేస్తున్నారని దీనిపై రాష్ట్ర డీజీపీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేయబోతున్నట్లు మన్నారం నాగరాజు సంచలన ఆరోపణలు చేశారు. ఏ పోలీస్‌స్టేషన్ చూసిన సెటిల్మెంట్లమయమైందని సివిల్ తగాదాలను దర్జాగా సెటిల్మెంట్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఏ అధికారంతో పోలీసులు సివిల్ తగాదాలను సెటిల్ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చట్టాలను దర్జాగా ఉల్లంఘిస్తున్నారని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అవసరమైతే ఉన్నతాధికారులతో పాటు న్యాయపోరాటం కూడా చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న ఈ సమస్యలపై వెంటనే తీర్చకపోతే షాద్‌నగర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి రాష్ట్ర సచివాలయానికి పాదయాత్ర చేసి అక్కడ ధర్నా చేపడుతామని హెచ్చరించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ప్రభుత్వం పీడీ కేసులు నమోదు చేస్తుందని షాద్‌నగర్‌లో కబ్జాకోరులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు కంపెనీలలో ప్లేస్‌మెంట్స్



కేపీఆర్ఐటీలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ ఈశ్వర్

**ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త:**

విద్యార్థులకు నాణ్యమైనవిద్యను అందిస్తూ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేపీఆర్ఐటీ ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఈశ్వర్ తెలిపారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను గురువారం ఆయన అభినందించారు. ఓమ్నీక్లౌడ్, లెగట్రో సంస్థలు నిర్వహించిన ఉద్యోగమేళాలో విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఉద్యోగమాంధ్యమం సమయంలో కూడా కళాశాల యాజమాన్యం ప్లేస్‌మెంట్ ద్వారా 3వ సంవత్సరం చదివే విద్యార్థులకు 4 నుంచి 8 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన ప్యాకేజీలతో జాబ్స్ పొందడం పట్ల వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డిలు ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి మరెన్నో అవకాశాలను విద్యార్థులకు కల్పించి మంచి స్థాయిలో స్థిరపడేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కళాశాల డైరక్టర్ కార్పొరేట్ రిలేషన్‌షిప్ మేనేజర్ కిరణ్ కుంచం, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు జనగాంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

**పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని జనగాంలో శుక్రవారం(నేడు) శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. పల్లకి సేవా, ఊరెగింపు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం సందర్భంగా ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గురువారం రాత్రి నిర్వహిస్తున్న భజన కార్యక్రమాలలో ఆయా గ్రామాల భజన మండలి కమీటీలు పాల్గొనన్నుట్లు చెప్పారు. స్వామి వారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేసారు.

## గోదుమకుంట గ్రామంలో తడి,పొడి చెత్తపై అవగాహన

**కీసర,మే4,ప్రభాతవార్త:**

మండలంలోని గోదుమకుంట గ్రామంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 సర్వేలో భాగంగా ప్రతి ఇంటి నుండి తప్పకుండా తడి చెత్త,పొడి చెత్తపై అవగాహన కల్పిస్తూ గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇవ్వటానికి గాను ఇంటింటి అవగహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటిలో ఏర్పడిన తడి చెత్త,పొడి చెత్తను వేరు చేస్తూ చెత్త సేకరణ సిబ్బందికి అందిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపిఓ నందకిషోర్,పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,చీర శేఖర్,చీర రజిత శ్రీ మహేష్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథ,నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం యాదవ్,కో ఆప్షన్ సభ్యులు,స్టాండిగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గోదుమకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తడి,పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి, జడ్పీటీసి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, జడ్పీటీసి, పిఎసిఎస్ చైర్మన్ తదితరులు

**యాచారం, మే 4 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కొప్పు సుకన్యభాషా, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన యాచారం, మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారుల చేతుల్లో మోసపోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. క్వింటా ధాన్యానికి రూ. 2060 మద్దతు ధర చెల్లించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, యాచారం పీఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి కిషన్, ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్, జోగిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు స్వరూప శ్రీనివాస్, శశికళ, మల్లారెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు తలారి మల్లేష్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

### - మహాజన సోషలిస్టు పార్టీ



నిరసన ధర్నాలో పాల్గొన్న ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు

**యాచారం, మే 4 ప్రభాతవార్త**

దళిత బంధులో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వెంటనే చర్యలు తీసుకోవాలని యాచారం మండల కేంద్రంలో మహజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని సిద్ధపురం శ్రీకాంత్, మూలి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొండాపురం కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఇంచార్జి పోతుగంటి కృష్ణ మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చిట్టా బయట పెట్టి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందికంటి ఆనంద్, కంబాలపల్లి యాదయ్య, మసు z మహేందర్, మస్కు ఆనంద్, జైతారం వినోద్, జోగు వంశీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## 5న ఛలో బుద్ధవనం

### -ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్యాగరిరాజు

**మొయినాబాద్, మే 04, ప్రభాతవార్త :** చలో బుద్ధవనం కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భేగరిరాజు పిలుపునిచ్చారు, గురువారం ఆయన వార్తపత్రికతో మాట్లాడుతూ 2567వ బుద్ధ జయంతి సందర్భంగా బౌద్ధ సాంస్కృతిక ధమ్మ మహోత్సవ యాత్రను విజయవంతం చేయాలని అన్నారు, 2567 జయంతి సందర్భంగా హైద్రాబాద్ నడిబోడ్డున 125 అడుగుల భారతరాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహేబ్ అంబేద్కర్ విగ్రహం దెగ్గర నుండి నాగర్జునసాగర్ బౌద్ధవనాన్నికి కార్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, దేశంలోనే చాల ప్రాచీనమైన బౌద్ధం ప్రతి ఒక్కరికి తెలిసేలా ర్యాలీ భారి బహిరంగంగా తీయాలని, బౌద్ధ సిద్దాంతం ఈ దేశానికి ప్రస్తుత పరిస్దితిల్లో ఎంతో అవసరమని, బుద్ధుని నీతినియమాలు, నేటి సమాజంలో యువతకు ఎంతో అవసరమన్నారు, అలాంటి మహబావుని జయంతిని విజయవంతం చేయడానికి అంబేద్కర్ సంఘాలు, వివిధ కుల సంఘాల నాయకులు, మేదావులు తధితరులు పెద్ద ఎత్తున పాల్గోని ఈ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలిని పిలుపునిచ్చారు, శుక్రవారం ఉదయం 8 గంటలకు హైద్రాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం నుండి ర్యాలీ ప్రారంబమౌతుంని ప్రి ఒక్కరు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి

### -బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గుడిపల్లి నితిష్‌రెడ్డి

**చేవెళ్ల, మే 4, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని బిజెవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు గుడిపల్లి నితిష్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరులతోమాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హమిలన అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలను సిఎం కెసిఆర్ మోసం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చేబుతామన్నారు. రాష్రంలో ప్రజలకు ఇచ్చినహమిలు నేరవేర్చడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. దేశ రక్షణకు ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న కేంద్రంలో మోడీ స్పూర్తిగా పార్టీ శ్రేణుల పనిచేయాలన్నారు. టిఆర్ఎస్‌ను ఓడించే శక్తిగా బిజెపినే ఎదిగిందన్నారు. దేశం మొత్తం బిజెపికి బ్రహ్మ రథం పలుకుతున్నారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో ప్రజలలల్లో విశ్వాసం కోల్పోయారన్నారు. పేపర్ లీజేజీలతో పాటు స్కీంలల్లో ఆరోపణలు ఎదుర్కోటుంన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## స్థలాన్ని కబ్జా చేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు

**శంషాబాద్ మే4,ప్రభాతవార్త :**

శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామంలో ఇంటి ముందు ఉన్న స్థలంలో కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడుతున్నారని బాధితులు రామ చంద్రరావు గూడ,శ్రీధర్ రావులు శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పెద్దషాపూర్ గ్రామం నుండి జూకల్ వెళ్లే దారిలో ఉన్న తమ సొంత భూమి స్థలంలో కొందరు వ్యక్తలు పథకం ప్రకారం చిన్న చిన్న నిర్మాణాలను చేపడుతూ స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వం పచ్ఛధనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తుంటే వీరు మాత్రం తమ ఇళ్లలోని చెత్తాచెదారాన్ని డైపర్లను తీసుకొని వచ్చి తమ స్థలంలో వేస్తున్నారని ఆరోపించారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇంట్లో ఉన్న మహిళలను బూతు మాటలు తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తల్లి 90 సంవత్సరాల వృద్ధురాలని నానా బూతు మాటలు తిడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ అధికారులు చర్య తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.



స్థలం ఆక్రమించడానికి చేస్తున్న ప్రయత్నాలను చూపుతున్న శ్రీధర్ రావు


కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రాయపోల్, మే 4 ప్రభాతవార్త :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులు పండించిన ప్రతీ గింజను మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి అన్నారు. గురువారం రాయపోల్‌తో పాటు తిమ్మక్కపల్లి, కొత్తపల్లి, టెంకంపేట, గొల్లపల్లి, రామారం, లింగారెడ్డిపల్లి, అనాజిపూర్, మంతూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ సర్పంచ్‌లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చెస్తుందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రాజిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మౌనికరాజిరెడ్డి, రంగమ్మ, సత్తమ్మ, సరోజన, శోభ, షేకమ్మ, వెంకట్రాంరెడ్డి, ఉప సర్పంచ్‌లు వెంకట్‌గౌడ్, ఎక్కల మల్లేశం, లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, ఏపిఎం దుర్గాప్రసాద్, ఎంపీడీవో మునయ్య, తహసీల్దార్ సహదేవ్, ఐకెపి సిబ్బంది వార్డు మెంబర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు : ఎంపిపి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, మే 4, ప్రభాతవార్త :** రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధరను పొందాలని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. చౌదారం, అల్లీపూర్ గ్రామాల్లో అల్లీపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అకాల వర్షంతో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. ప్రతి వరి గింజను కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ రైతులను అదుకోవడమే బిఆర్ఎస్ సర్కారు లక్ష్యమన్నారు. తదితరులు మాట్లాడారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కాముని శ్రీనివాస్, కనకరాజు, సదానందంగౌడ్, పెండాల్య అనిత బాలయ్య, కాల్వ ఎల్లయ్య, కిష్టయ్య, నముండ్ల రామచంద్రం, అల్లీపూర్ సొసైటీ సీఈవో బబ్బురు బాల్‌రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

**చిన్నకోడూరు, మే 4, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలలో కంటిపరీక్షలు చేయించుకొని సమస్యలను తొలిగించుకోవాలని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. చౌదారంలో గురువారం ఆయన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాకృష్ణశర్మతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కంటిపరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరం ఉంటే వెంటనే ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. పేదలకు కంటి వెలుగు పథకం ఒక వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌లు పెండ్యాల అనిత బాలయ్య, కాల్వ ఎల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్లు బొడిగే సదానందంగౌడ్, ములకల కనకరాజు, మాజీ సర్పంచ్ పరకాల మల్లేశంగౌడ్, ఉప సర్పంచ్ కిష్టయ్య, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, అశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేషవాహనంపై వరదరాజస్వామి ఊరేగింపు


శేషవాహనంపై వరదరాజస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

**మర్కుక్, మే 4 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం వరదరాజ్‌పూర్ గ్రామంలోని రెండవ కంచిగా పిలువపడే వరదరాజులస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరంమాదిరిగానే ఈ ఏడు స్వామివారి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం భూనీళ సమేత వరదరాజుల స్వామి వారికి వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య విశేష పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం అందంగా అలంకరించిన శేషవాహనంపై స్వామివారిని భాజాభజంత్రీల మధ్య గ్రామ పురవీధుల్లో హనుమాన్ దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్‌కుమార్, ఆలయ పూజారులు వరదాచారి, గోపాలచారి, పురుషోత్తంచారి, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ ప్రధాని కావడం ఖాయం

**-ములుగు మండల నాయకులు**

**ములుగు, మే 4 (ప్రభాతవార్త):** రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రధానమంత్రి కావడం ఖాయమని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నేత జుబేర్‌పాషా, సీనియర్ నాయకుడు అర్జున్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి వెళ్ళిన సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. బిజెపి పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ప్రజల్లో రోజురోజుకు బిజెపి పార్టీకి ఆదరణ తగ్గుతుందని అన్నారు. బిఆర్ఎస్ రానున్న రోజుల్లో తిరుగులేని జాతీయ పార్టీగా ఎదుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ ప్రధానమంత్రి అయితే దేశంలో బడుగు, బలహీన వర్గాలకు మంచి రోజులు వస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఢిల్లీ కార్యాలయంలో జరిగిన సుదర్శన హోమం, వాస్తుపూజ, పూర్ణాహుతి తదితర కార్యక్రమాల్లో ఎంపి సంతోష్‌రావు, మంత్రి ప్రశాంత్‌రెడ్డిలతో కలిసి వారు పాల్గొన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


ఢిల్లీలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ములుగు నేతలు

# 39వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు



జేపిసీ నాయకులతో కలిసిరిలే నిరాహార దీక్ష చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**రామాయంపేట, మే 4, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 39వ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు మద్దతు తెలియజేసి రిలేదీక్షల్లో కూర్చున్నారు. అంతకుముందు ముదిరాజ్ సంఘం నాయకులు పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీతో వచ్చి మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి దీక్షా శిబిరంలోకి చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. తమరు రామాయంపేటకు వచ్చినప్పటినుండి నేటి వరకు ఇక్కడి ముదిరాజ్ సంఘం సభ్యులందరము మీకు మద్దతుగా నిలుస్తున్నామన్నారు. అయినప్పటికీ మీరు రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయకుండా కాలయాపన చేస్తూ, మా రామాయంపేట ప్రజలను, మా ముదిరాజ్ సంఘం సభ్యులను మోసం చేస్తున్నారని అన్నారు. మీరు చేస్తున్న మోసాలను అన్నింటినీ కలిపి మీకు తిరిగి ఇచ్చేరోజు అతి తొందరలోనే ఉన్నదని, ఆరోజులే అతి త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికలని ఘాటుగా విమర్శించారు. రామాయంపేటకు అన్ని అర్హతలు ఉన్నాకానీ కేవలం మీ రాజకీయ జిమ్మిక్కుల కోసం, మీ రాజకీయ లబ్ధికోసం రామాయంపేటను డెవలప్‌మెంట్ కాకుండా ఏ రోజుకు ఆరోజు రామాయంపేటను దీనావస్థలోకి నెట్టేస్తున్నారని అన్నారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్‌గా మారితే 2026వ సంవత్సరంలో రామాయంపేట నియోజకవర్గంగా మారుతుందని గ్రహించి, అలా జరిగితే జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంపైన మీ పట్టు తప్పుతుందని ఊహించుకొని రామాయంపేటను ఎడారిగా మార్చుతున్నారని ఘాటుగా విమర్శించారు. అలాగే రామాయంపేట పట్టణంలో మీరు రాకముందే సుమారుగా 20 సంవత్సరాల క్రితమే రామాయంపేటలో ఉన్న వ్యాపారాలన్నీ కూడా చాలా మంచిగా ఉండేవని, ఇప్పుడు అలాంటివి ఏ ఒక్క వ్యాపారస్థుడు పూర్తి సంతృప్తితో లేరని 20 సంవత్సరాల క్రితం ఏ వ్యాపారస్థుడైన కొత్తగా వ్యాపారం పెట్టుకోవాలంటే ఒక్క దుకాణం కూడా అద్దెకు దొరికేదికాదని, కానీ ప్రస్తుతం సుమారుగా 50కి పైగా దుకాణాలు టూలెట్ బోర్డుతో దర్శనమిస్తున్నాయన్నారు. కాబట్టి ఇకమీదటైనా రామాయంపేట వ్యాపారస్థులను, ప్రజలను దృష్టిలో పెట్టుకొని రామాయంపేటను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులతో పాటు ముదిరాజ్ సంఘం పెద్దలు పుట్టిరాజు,ఎర్రం ఆంజనేయులు, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, పుట్టి స్వామి, చిలుక స్వామి, పోచమ్మల స్వామి, పుట్టి శ్రీనివాస్, పెంటమీద శ్రీనివాస్, దేవుని సర్వయ్య, పోచమ్మల శివయ్య, అక్కల సిద్ద రాములు, దేవుని శ్రీనివాస్, అంతంపల్లి మల్లేశం, రొయ్యల కిషన్, భూమ యాదగిరి, ఎర్రం వెంకటేశం, రొయ్యల ఎల్లం, జలగడుగుల యాదగిరి, భూమ కిషన్, జలగడుగుల సిద్దరాములు, రొయ్యల వెంకటేశం, భూమ సిద్దరాములు, శివగారి యాదగిరి, గంగేరి పోచయ్యతో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమెత్తంలో హాజరయ్యారు.


మాట్లాడుతున్న ఎంపిపి పుష్పలత కిషన్‌రెడ్డి

## సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి : ఎంపిపి

**దుబ్బాక, మే 4, ప్రభాతవార్త :** ప్రాణాల్ని నిలిపే సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపిపి కొత్త పుష్పాలతకిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపిపి కార్యాలయంలో సీపీఆర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సీపీఆర్‌పై అవగాహనఉంటే కార్డియాక్ అరెస్టును తగ్గించొచ్చని తెలిపారు. రక్త ప్రసరణ అగిపోకుండా ప్రాథమికంగా అ వ్యక్తిని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సలీంమియా, ఎంపిడిఓ భాస్కరశర్మ, ఎస్ఐ బత్తుల మహేందర , ఐసిడిఎస్ తిమ్మాపూర్, రామక్కపేట పిహెచ్‌సిల మెడికల్ అఫీసర్లు హిమబిందు, భార్గవి, సీడీపీఓ చంద్రకళ, తిమ్మాపూర్, రామక్కపేట పిహెచ్‌సీల సిబ్బంది, హెచ్ఈవో రవీందర్, దయాకర్, భాస్కర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం వద్దు

**-మున్సిపల్ చైర్మన్ వనిత**


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**దుబ్బాక, మే 4, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని..సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని దుంలపల్లి 4,5వ వార్డులలో మెప్మా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అమె మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందన్నారు. రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అధికం సుగుణ, కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు గన్నె భూంరెడ్డి, అధికం బాలకిషన్‌గౌడ్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాభిశిలా పండగకు రావాలని మంత్రికి ఆహ్వానం

**కొండపాక, మే 4, ప్రభాతవార్త :** కొనాయిపల్లిలో ఈ నెల 5వ తేది నుండి ప్రారంభమయ్యే నాభిశిలా(బొడ్రాయి) పండగా, నూతన పోచమ్మ మాతల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి రావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైదరాబాద్‌లో ఆయన స్వగృహంలో గురువారం గ్రామస్తులతో కలసి మాజీ సర్పంచ్ మిట్టపల్లి రుషి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందించారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : దుర్గాప్రసాద్ స్వామీజీ

**మిరుదొడ్డి, మే 4, ప్రభాతవార్త :** దైవచింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని అఖిలభారత హనుమన్ దీక్ష పీఠాధిపతి శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ అన్నారు.గురువారం మండలంలోని అరేపల్లి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో అఖిలభారత హనుమాన్ దీక్ష సేవాసమితి అధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. హనుమత్ దీక్షతో మనిషిలో పరివర్తన వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో సాంకేతికత విప్లవం వచ్చిన తర్వాత చదువు ఉద్యోగం, వ్యాపారం పని ఒత్తిడి మానసిక ప్రశాంతత కరువైందన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని సనాతన హిందూ ధర్మ సిద్ధాంతతాలను అచార సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అన్నారు. అంతకుముందు అలయంలో హనుమాన్ భక్తులు హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు స్వామివారి అధ్వర్యంలో గణపతి హోమం, రుద్రహోమం, మన్యుసూక్త హోమంతో పాటు ప్రత్యేక పూజల నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు విట్టాల రాజపున్నయ్యశర్మ, చంద్రశేఖర శర్మ, రమేష్ శర్మ, మాజీ సర్పంచ్ చిప్ప శివకుమార్, అర్జున్‌రావు, యాదన్‌రావు, నర్సింగరావు, గువ్వాడి శ్రీనివాస్, వచ్చేపల్లి రాజు, గరిపల్లి రామచంద్రం, కానుగంటి మల్లయ్య, గురు స్వామి గద్దం అంజనేయులు, గ్రామస్తులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంభూ నరసింహస్వామి జయంతి

**సిద్దిపేట రూరల్, మే 4, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ గుండ్ల చెరువు పరిధిలోగల లక్ష్మీ రంగానాయక గుట్టపైన స్వయంభూగా వెలసిన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గురువారం నరసింహ స్వామి జయంతి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామివార్లకు విశేషమైన అభిషేకాలు, పూజలు అలయ అర్చకులు చెన్నోజు రాములు ఘనంగా నిర్వహించారు.

**రైతు సంఘం పోరాట ఫలితమే**

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చేర్యాల, మే 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పోరాట ఫలితంగానే వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారని ఏఐకేఎస్ జిల్లా నాయకులు కత్తుల భాస్కర్‌రెడ్డి అన్నారు. వడ్లను రైతాంగం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి 20రోజులు గడుస్తున్నా పిఏసిఎస్,ఐకేసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం కారణంగా వడ్లు తడిసి మొలకెత్తుతున్నాయని వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటివల తహసీల్దారు కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించామని ఈ పోరాట ఫలితంగానే మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని అన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

## రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

**ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**కొండపాక, మే 4, ప్రభాతవార్త :** రైతులను ఆదుకోవడానికి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం, బొబ్బాయిపల్లి, మేదినిపూర్ గ్రామాల్లో ఎంపిపి ర్యాగళ్ల సుగుణ, రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కే ంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను అశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్ మండల కో అర్డినేటర్ దుర్గయ్య, తహసీల్దార్ అశాజ్యోతి, ఎఓ ప్రియాదర్శిని, సర్పంచులు లక్ష్మి రాజయ్య, కొల శ్రీనివాస్, దశరథం, బచ్చలి మహిపాల్, కిరణ్ కుమార్‌చారి, ప్యాక్స్ వైస్‌చైర్మన్ అమరేందర్, ఎంపిటిసిలు విరుపాక ప్రణవి శ్రీనివాస్‌రెడ్డి, హరిత సంతోష్‌రెడ్డి, నాయకులు కర్ణాకర్, చరణ్, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడేం కృష్ణారెడ్డి, కందూరి ఐలయ్య, ఇండ్ల కనకయ్య, శ్రీకాంత్‌రెడ్డి, కాసం నవీన్, ఆత్మ కమిటి డైరెక్టర్లు చిరంజీవి, రమేష్‌రెడ్డి, సున్నం భాస్కర్, తూం మహేందర్, రైతులు పాల్గొన్నారు.

### మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి సిఎం కెసిఆర్ తపన

**కొండపాక, మే 4, ప్రభాతవార్త :** మత్స్యకారుల అభివృద్ధి కోసమే సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం బొబ్బాయిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి వస్తుండగా కుకునూరుపల్లి లక్ష్మి చెరువులో చేపలు పడుతున్న మత్స్యకారులను చూసి అక్కడ కొంత సేపు అగి చేపలు పడుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి సీఎం కేసీఆర్ ఐదు సంవత్సరాలుగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కొంత వెసులుబాటు కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు.

## ముగిసిన శ్రీలక్ష్మీనృసింహుని జయంతి మహోత్సవం

**వర్గల్, మే 4 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో ఈనెల 1వ తేదీన ప్రారంభమైన స్వామివారి జయంతి మహోత్సవాలు 4వ తేదీ గురువారంతో వైభవంగా ముగిశాయి. ఇందులో భాగంగా గురువారం ఆలయంలో మూలమంత్ర హవనములు, మహా పూర్ణాహుతి, శతఘటాభిషేకము, నివేదన, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు నృసింహ విర్భావము నివేదన, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ జయంతి మహోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**6న మంత్రి క్యాంపు కార్యాలయంలో**

## హనుమాన్ భజన, భిక్ష కార్యక్రమం

**సిద్దిపేట రూరల్, మే 4, ప్రభాతవార్త :** ప్రతి యేటా మంత్రి తన్నీరు హరీష్‌రావు స్వగృహంలో జరిగే హనుమాన్ మాలదారణ స్వాములకు నిర్వహించే భిక్షా కార్యక్రమంలో భాగంగా ఈనెల 6న మంత్రి హరీష్‌రావు అధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకులు, హనుమాన్ మాలదారణ స్వాములు కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డిలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ 6న మధ్యాహ్నం 12 గంటలకు స్వాముల భజన కార్యక్రమం అనంతరం భిక్షా నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని హనుమాన్ మాలదారణ స్వాములు అందరూ పాల్గొని బిక్షను స్వీకరించాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ సతీష్, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు పిండి అరవింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్తిరెడ్డి, నాయకులు దరిపల్లి శీను, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, మే 4, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో గురువారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... శాలీపేట గ్రామానికి చెందిన అంజాగౌడ్(28) గవ్వలపల్లి చౌరస్తాలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ తల్లి సుజాతతో ఉంటున్నాడు. కొన్నిరోజుల క్రితం సోదరుడు యాదగిరిని హత్య చేసి నిందితుడుగా ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందులు తోడు కేసులో తనకు ఎలాంటి శిక్ష పడుతుందో అని మనోవేదనకు గురయ్యేవాడని తల్లి తెలిపింది. హత్య కేసు ఉండటంతో తనను వివాహం చేసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదనే మనస్థాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

**ములుగు, మే 4 (ప్రభాతవార్త):** రాజీవ్ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో విద్యార్థి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన ములుగులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ములుగు గ్రామానికి చెందిన విద్యార్థి అజీముద్దీన్(19) గురువారం ములుగు నుండి జగదేవ్‌పూర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ములుగు ప్రభుత్వ గురుకుల పాఠశాల ముందు రాజీవ్‌రహదారిపై వెనకాల నుండి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో అజీముద్దీన్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని తండ్రి కుతుబుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు హెడ్ కానిస్టేబుల్ శేఖర్ తెలిపారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ హరికృష్ణ

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**శివ్వంపేట, మే 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అన్నిగ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. పాంబండ, ఉసిరికపల్లి, చెన్నాపూర్, అల్లీపూర్ తదితర గ్రామాల్లో కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డిలు గురువారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సరైన గిట్టుబాటు ధర కల్పించాలనే ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారుల ద్వారా కొనుగోలు కేంద్రాల నిర్వహణ జరుగుతుందన్నారు. కాగా ఏదుల్లాపూర్ గ్రామంలో సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచులు బోళ్ల భారతి భిక్షపతి, బాబూరావు, పిట్ల సుగుణ శ్రీనివాస్, తలారి శివులు, ఎంపీటీసీ సభ్యులు మర్రి సత్తిరెడ్డి, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, పుల్లగుర్ల అంజిరెడ్డి, ఆకుల శ్రీనివాస్, అక్కమొళ్ల మహేష్‌యాదవ్, నాగేశ్వర్‌రావు, జగన్, పీఏసీఎస్ సీఈవో మధు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ముత్యాల తలంబ్రాలు అందజేత

**గజ్వేల్, మే 4 (ప్రభాతవార్త):** భద్రాచలం దేవస్థానం ముత్యాల తలంబ్రాలను గురువారం రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో చెలిమి ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ ముత్యాల తలంబ్రాలు మన పట్టణానికి రావడం అదృష్టమన్నారు. భగవన్నామ స్మరణతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. చెలిమి ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసీదాస్, యాదగిరి, కిరణ్, దొంతుల ఆనంద్, గుంటుకు శ్రీనివాస్, ఆంజనేయులు, టెంట్ నర్సింలు, నాగపురి రమేష్, శ్రీనివాస్, ప్రదీప్, సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న కనకయ్యముదిరాజ్

**గజ్వేల్, మే 4 (ప్రభాతవార్త):** నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి కనకయ్యముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం వర్గల్ మండలం నాచారం లక్ష్మీనృసింహ్మస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మి ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిరుపేదలను ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కదుల్ల ఎల్లేశం, గుజ్జేటి రాజు, పూదరి నర్సింలు, పొద్దుటూరి శ్రీనివాస్, కొంగల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కృపానందం**

**గజ్వేల్, మే 4 (ప్రభాతవార్త):** పేదలకు అండగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంను కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు మన్నె కృపానందం అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి పదకాన్ని నీరుగారుస్తూ పేదల పొట్టగొట్టే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి సంవత్సరం ఉపాధిహామీ పథకానికి నిధులు తక్కువ కేటాయిస్తూ నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. కరోనా సమయంలో ఎంతో మంది పేద ప్రజలు పట్టణాలు వదిలి తమ సొంత గ్రామాలకు తిరుగుబాట పట్టారని, అలాంటి పేదవారికి అండగా ఉండాల్సిన ఉపాధిహామీ పథకంకు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**కొల్చారం, మే 4 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల సంతోష్‌కుమార్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన లునావత్ సునీత గత కొంత కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 48 వేల చెక్కును లబ్ధిదారుకు అందజేసినట్లు జెడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం సర్పంచి కరెంటు ఉమాదేవి రాజాగౌడ్, పాండ్ర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడీ బల్బులు అందజేసిన మహేష్‌గుప్త

**శివ్వంపేట, మే 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామానికి రూ. 25 వేల విలువగల ఎల్ఇడి బల్బులను జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్ గుప్త అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, పంబాల సంతోష్, జ్యోతి సింహం, కె. లక్ష్మీనారాయణ, నాయకులు షేక్ అలీ, ముద్దగల్ల రాజు, ఖదీర్, దొడ్ల అశోక్, గౌరీశంకర్, త్రినేష్‌గౌడ్, హరీష్, నజీర్, సలీం, తండావాసులు జగన్, గోపాల్, కిషన్ పాల్గొన్నారు.

## నేడు శివ్వంపేటకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాక

**శివ్వంపేట, మే4 ప్రభాతవార్త:** మండలంలో ఈ నెల 5వ తేదీన నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుమల మదన్‌రెడ్డి పర్యటించనున్నారు. వివిధ గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. అన్ని శాఖల అధికారులతో సమీక్షలు జరిపిన అనంతరం మండలంలోని సమస్యలపై అడిగి తెలుసుకోనున్నట్లు తెలుస్తుంది. అదేవిధగా పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, సేవారత్న అవార్డు గ్రహీత, మండల పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డితో కలిసి ఆయన పాల్గొననున్నారు. ఈ మహోత్సవానికి బండారి గంగాధర్ పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు ఆహ్వానాలు అందజేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, చిట్కుల్ సర్పంచి నీలం మధు హాజరుకానున్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సం

**కొల్చారం, మే 4 ప్రభాతవార్త:** మండలపరిధిలోని కొంగోడ్ గ్రామ శివారులో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో గురువారం ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణోత్సవం వేద మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు విగ్రహ ప్రతిష్ట, కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలను గౌడ సంఘం సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రవచనాలు ఇచ్చారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు కుకునూరి సత్యాగౌడ్, సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్, గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు ఉన్నారు.


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



శివంపేటలో ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడివో

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ

**చౌటకూరు, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేట, వెంకట కిష్టాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామి పనులను గురువారం ఎంపిడిఓ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న చెరువులో పూడిక తీత పనులను పరిశీలించిన ఎంపడిఓ పనులు చేపడుతున్నే ఉపాధి కూలీలను పలు విషయాలను అడగితెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించినట్లుగా నిత్యం 272 రూపాయలు కూలీ అందేలా పనులు చేయాలని, కొలతల ప్రకారం కూలీ అందుతుందన్నారు. పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరు 100 రోజులు పనులు చేసుకుని ఉపాధి అందుకోవాలన్నారు. పనులు చేపట్టడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అని కూలీలను అడగి తెలుసుకున్నారు. ఎంపిడిఓ వెంట ఉపాధి ఏపిఓ సంతోష్, ఈసి మహేశ్వర్‌రెడ్డి , కూలీలు ఉన్నారు.

## భర్తను చంపిన భార్యకు జీవిత ఖైదు

**కంది, మే 4, ప్రభాతవార్త:** కట్టుకున్న భర్తను చంపిన భార్యకు జీవిత ఖైదు విధిస్తూ జిల్లా న్యాయాధికారి గురువారం తీర్పువెల్లడించినట్లు ఎస్ఐ యం రాజేష్ నాయక్ వివతెలిపారు. ఎస్ఐ యం రాజేష్ నాయక్ కథనం ప్రకారం... ఇంద్రకరణ్ పోలీసు ఠాణా పరిధిలోని చేరియాల్ గ్రామానికి చెందిన మాద జయమ్మ, మాద నర్సింలు ఆలుమగలు, 2019 సంవత్సరంలో కట్టుకున్న భర్త నర్సింలు (45)ను భార్య జయమ్మ హత్య చేసిందని గుర్తు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా కోర్టు గురువారం నిందితురాలు భార్య జయమ్మకు జీవిత ఖైదు, 5వందల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా న్యాయాధికారి ఎస్ శశిధర్‌రెడ్డి తీర్పు వెల్లడించినట్లు ఇంద్రకరన్ ఎస్ఐ యం రాజేష్ నాయక్ వివరించారు.

## పాడి రైతులకు విజయడైరీ గేదెల పంపిణీ

**-విజయడైరీ ఉపసంచాలకులు మోహనమురళి**



పాడిరైతులకు గేదెలను అందచేస్తున్న విజయడైరీ అధికారులు

**జహీరాబాద్ (కోహీర్) మే 4, ప్రభాతవార్త:** విజయ డైరీకి పాలను సరఫరా చేసే రైతులకు 35 శాతం సబ్సిడీలో పాడి గేదెలను ముద్ర రుణాల కింద అందచేయడం జరుగుతుందని పాడి పరిశ్రమ శాఖ సంగారెడ్డి జిల్లా విజయ డైరీ ఉప సంచాలకులు పి మోహనమురళి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని మదిరి గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం పాడి రైతులకు ముద్రా రుణాల కింద 18 పాడి గేదెలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా విజయడైరీ అధికారులు గ్రామానికి చేరుకుని బాధిత రైతులతో అధికారులు పలు విషయాలను అడగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయడైరీ డిడి మోహనమురళి మాట్లాడుతూ విజయ డైరీకి పాలను సరఫరా చేసి ఎస్‌సి, ఎస్టీ, బిసిలకు 35 శాతం సబ్సిడీతో పిఎంఈజిపి కింద పాడి గేదెల కొనుగోలుకు ముద్ర రుణాలను అందచేస్తామని, ఇతరులకు 20శాతం మార్జిన్ మనీ కింద అందచేస్తామన్నారు. అవసరమున్న రైతులు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జహీరాబాద్ మిల్క్ చిల్లింగ్‌సెంటర్ మేనేజర్ బి దేవిడ్ రాజు, గ్రామ సర్పంచన రమేష్ సాగర్, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు దత్తాత్రి, కోహీర్ విజయ డైరీ సూపర్ వైజర్ అబ్దుల్ మాజిద్, సింగితం బస్వరాజ్, రైతులు పాల్గొన్నారు.

### అమెరికా వెళ్లిన ఎంపి రంజిత్ రెడ్డి దంపతులు

**శంషాబాద్ మే4,ప్రభాతవార్త :** తన కొడుకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి అమెరికా వెళ్తున్నట్లు చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి తెలిపారు.పిల్లల ఎదగుదలను,వారు సాధించిన విజయాలను దగ్గర నుండి చూడటం కోసం తన సతిమణి సీతా రెడ్డితో కలిసి గురువారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి అమెరికాకు బయలుదేరి వెళ్లారు.తిరిగి ఈ 16వ తేదిన ఇండియా రానున్నట్లు ఆయన పత్రికా ప్రకటన ~లో వెల్లడించారు.చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు ఏదైనా అవసర నిమిత్తం తన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ

**చౌడాపూర్ మే4,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన సుగం శెట్టి మహేష్ కుమార్ తనవంతుగా అర్హత ఉన్న 15మంది పేద యువకులకు సొంత నిధులతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను అందించారు.మండల ఎస్సై ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై గిరి మాట్లాడుతూ... యువకులకు లైసెన్సులతో పాటు హెల్మెట్లు కూడా ధరించాలని, తమ ప్రాణాలను కాపాడుకుని కుటుంబాలకు అండగా ఉండాల న్నారు.అదేవిధంగా మహేష్‌ను అభినందించి లైసెన్స్ పొందిన యువకులకు హెల్మెట్లను కూడా అందించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మందిపాల్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

### మదనపల్లి కొత్త తండా పంచాయతీ
## ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

**శంషాబాద్ మే4,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని మద నపల్లి కొత్త తండా గ్రామపంచాయతీలో జరుగుతున్న అవకతవ కలను చర్చించడానికి ప్రత్యేక గ్రామపంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పంచాయతీ సభ్యులు మండల అభివృద్ధి అధికారికి గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ దేవా నాయక్ ,గ్రామ కార్యదర్శి కుమ్మక్కై ఎలాంటి నిర్మాణాలు లేన ప్పటికి ఇంటి నంబర్లు మంజూరు చేస్తున్నారని వారు తెలిపా రు.కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు సర్పంచ్,గ్రామ కార్యదర్శి కలిసి అక్రమంగా భూములు రిజిస్ట్రేషన్‌ను ప్రోత్స హిస్తున్నా రని దీని ద్వారా అసలైన భూ యజమానులకు తీవ్ర నష్టం జరు గుతున్నదని పంచాయతీలో తీర్మానం చేయకుండా అనేకమందికి ఇంటికి నంబర్లు మంజూరు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిం చారు.ఇలాంటి నిర్మాణాలు లేనప్పటికి కనీసం ఒక గది కూడా నిర్మించని భూముల్లో కూడా ఇంటి నంబర్లు కేటాయించి టాక్సు వసూల్ చేస్తున్నారని దీని వెనుక ఉన్న కుంభకోణాన్ని బయటకి తీయడానికి ప్రత్యేక పంచాయతీ సమావేశం ఏర్పాటు చేయడం తో పాటు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని పంచాయతీ సభ్యులు లక్ష్మణ్,బదియా, బుజ్జీ,సునీత, వాలి, గాంగ్లి,తదితరులు డిమాండ్ చేశారు.

## క్రీడల్లో గెలు పోటములు సహజం

**-సినీ యాక్టర్ కొమరయ్య వెల్లడి**

**చేవెళ్ల, మే 4, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతా యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యంనువెలికి తీసి, ప్రోత్స హించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సినీ యాక్టర్ కొమరయ్య పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కెవిఆర్ గ్రౌండ్ లో కనకమామిడి వెంకట్‌రెడ్డి, మాడి రంగారెడ్డిల గుర్తుగా గత నెల రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఫైనల్ జరిగింది. ముగింపు టోర్నమెం ట్ చేవెళ్ల స్ట్రైకర్స్,మొయినాబాద్ స్టార్స్ ఫైనల్‌మ్యాచ్‌లో మొద టి బహుమతి మొయినాబాద్ స్టార్స్‌కు లక్ష రూపాయలు ,షీల్డ్,రెండవ బహుమతిగా చేవెళ్ల స్ట్రైకర్స్‌కు రూ.50 వేయిలు, షీల్డ్‌ను అందజేశారు.



తడ్కల్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ఉప్పరిగూడెంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి చైతన్య

# వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణఖేడ్ శాసన సభ్యులు భూపాల్‌రెడ్డి**

**కంగ్టి, మే 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో గురువారం నారాయణఖేడ్ శాసన సభ్యులు వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని సరఫరా చేసి లబ్దిపొందాలని సూచించారు. కేంద్రానికి తరలించిన ధాన్యం ఏ గ్రేడ్ ధాన్యానికి 2060, కామన్ గ్రేడ్ ధాన్యానికి 2040 రూపాయలను మద్దతు ధరగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం మనోహర్, రైతు సమన్వయ సమితి అధ్య క్షులు కోట ఆంజనేయులు, ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, ఐకెపి అధికారులు ధనరాజ్ గిరి, సంతోష్, ఎంపిటిసి సభ్యులు రుక్మిణి బాయి, అంబాజిరావు, రాజు పాటిల్, సిద్దు పాటిల్, హైమద్ తదితరులు ఉన్నారు.

**ఉప్పరిగూడెంలో..**

**పుల్కల్, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరిగూడెం గ్రామంలో గురువారం ఎంపిపి అధ్యక్షులు పట్లోళ్ల చైతన్య విజయభాస్కర్‌రెడ్డి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పి చైతన్య విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. మధ్య దళారులకు వరి ధాన్యం అమ్ముకుని అవస్థలు పడవద్దని, కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకు ధాన్యాంను విక్రయించుకుని లబ్దిపొందాలని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల రేణుక నర్సింలు, బద్రిగూడెం సర్పంచ్ రాములు, ఎంపిటిసి సభ్యులు పట్లోళ్ల మాణిక్‌రెడ్డి, వార్డు సభ్యులు సంకేపల్లి నర్సింలు, రైతులు సంజీవరెడ్డి, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కుళ్లిపోయిన గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**సంగారెడ్డి టౌన్, మే 4, ప్రభాతవార్త:** కలబ్‌గూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని కుళ్లి పోయిన శవం లభ్యమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ కథనం ప్రకారం... కలబ్‌గూరు గ్రామ శివారులోని మొగుళ్ల చెరువు నందు పక్షం రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి వయసు 30 నుంచి 35 సంవత్సరాల మధ్యలో ఉంటుందన్నారు. శవంపై నలుపు రంగు ఫుల్ షర్టు, నలుపు రంగు ప్యాంట్, ఎర్రని మొలదారం మెడలో జింజరము ఉందన్నారు. గ్రామ విఆర్ఓ నీరుడ మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, శవానికి సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మార్చురీలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని గుర్తిస్తే సంగారెడ్డి రూరల్ సిఐ 8712656719, సంగారెడ్డి రూరల్ ఎస్ 8712656746లకు సమాచారం అందించాలని ఎస్ఐ వివరించారు.

## రామాంతపూర్ పబ్లిక్ స్కూల్‌కు అల్లాదుర్గం బాలుడు ఎంపిక



అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా తీస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం,మే 4 (ప్రభాతవార్త):** 2023-24 విద్యాసంవత్సరంలో హైదరాబాద్‌లోని రామాంతపూర్ పబ్లిక్ స్కూల్ ఒకటవ తరగతిలో ప్రవేశానికై అదనపు కలెక్టర్ రమేష్ గురువారం తన ఛాంబర్‌లో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న పిల్లల తల్లిదం డ్రులు సమక్షంలో తీసిన లక్కీ డ్రాలో అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లికి చెందిన గడ్డం శ్రీవర్ధన్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి శాఖ సూపరిం టెండెంట్ గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : బిఎంఆర్

**చౌడపూర్ మే4,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షికోత్సవ ఉత్సవాలలో డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఆయన మాట్లాడుతూ..లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని,ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు.వారితో పాటు జట్పిటిసి రాందాస్ నాయకులు నాగ రాజు,శివకుమార్, పాలనర్సింలు, నరేష్ స్వామి,కె.నర్సింహులు, మొగులయ్య,పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**పెద్దేముల్, మే 4, ప్రభాతవార్త:**

హరితహారంలో తెలంగాణకు ఎన్నో అవార్డులు రావడానికి కృషిచేసిన జూని యర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జేపిఎస్‌లు గోపాల్, మహేష్, స్నేహలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జేపిఎస్‌లు చేపడుతున్న రిలే నిరహర దీక్ష గురువారంతో 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న జేపిఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జేపిఎస్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేపిఎస్‌లు నర్సింహరెడ్డి, పరమేష్, ఆనంద్, చంద్రశేఖర్, క్రిష్ణ,రాజు, శ్రావన్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులందరూ హెల్మెట్ దరించాలి

**-యాలాల ఎస్ఐ అరవింద్**

**యాలాల మే4,ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని యాలాల ఎస్ఐ అరవింద్ తెలిపారు.గురువారం యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదాల నివార ణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.లక్ష్మీనారాయణపూర్ కొడంగల్ రోడ్డు మార్గంలో వచ్చే వాహనదారులను నిలిపి హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే చేకూరే ప్రయోజనాలను వివరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి

**కంగ్టి, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని ముకుంద్ నాయక్ తండాలో జరిగిన వివాహానికి జహీరాబాద్ మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్, డిసిసి ప్రధాన క్యాదర్శి శేఖర్‌పాటిల్‌లు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహానికి హాజరైన అతిథులు సురేష్‌శెట్కార్‌కు పెళ్లివారు శాలువాతో సత్కరించారు. తండాలో జరిగిన ఆడ పిల్ల వివాహానికి గ్రామ సర్పంచ్ రాథోడ్ సురేఖ 5వేల రూపాయలను గత కొంత కాలంగా అందిస్తున్నారు. గురువారం జరిగిన వివాహంలో సైతం సర్పంచ్ 5 వేల రూపాయలను విరాళంగా అందించి పెళ్లి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## ముగ్గులు వేసి నిరసన తెలిపిన మహిళా కార్యదర్శులు



ముగ్గులు వేసి నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయితీ మహిళా కార్యదర్శుల దృశ్యం

**జహీరాబాద్, మే 4, ప్రభాతవార్త:** తమను రెగ్యూలరైజ్ చేసి పే స్కేలు అందించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్న శాంతియుత నిరవధిక సమ్మెను 7వ రోజైన గురువారం వినూత్న రీతిలో ప్రభుత్వానికి నిరసన తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ముందు మహిళా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు రంగు రంగు ముగ్గులు వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

**ఆమనగల్లు, మే04, ప్రభాతవార్త:**

పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్య తనిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ వైద్యశాలలను ఊహించని విధంగా బ లోపేతం చేస్తుందని ఆయన కొనియాడారు. ఆమనగల్లు మండలం ఆకుతోట పల్లి గ్రామానికి చెందిన పర్వతాలు అనారోగ్యంతో బాధపడుతూ ఒప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నిట్టనారాయణ సహాయంతో ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ద్వారా ముఖ్య మంత్రి సహాయనిధికి ఆర్థిక సహాయం కోరుతూ దరఖాస్తు పెట్టుకోగా ప్రభు త్వం రూ. 36వేల రూపాయలు మంజూరు చేసింది. దీంతో గురువారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో బాధితునికి చెక్కును అందజేశారు. రాష్ట్రం లోని ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా స్థాయి పెంపును చేపట్టి ప్రజలకు ఉచితంగా మెరుగైన నాణ్యమైన వైద్యాన్ని అందిస్తుందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జయ ప్రకాష్ ఉన్నారు.

## కంటి వెలుగును వినియోగించుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి**

**కీసర,మే4,ప్రభాతవార్తః**

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజయవంతం చేయా లని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని శ్రీ రాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అంది స్తారన్నారు.అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు.తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు.పేద,మధ్య తరగ తి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజుల పాటు నిర్వహించి మందులు,కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్,శ్రీ రాంనగర్ కాలనీ అధ్యక్షులు రాఘవేందర్‌రావు, నాయకులు నర్సింహ్మరెడ్డి,కొండల్‌రావు,రవి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట భూ బాధితుడి ఆందోళన

## తన భూమి ఇప్పించాలంటూ వేడుకోలు

**హుస్నాబాద్,ఎ4పభాతవార్త :** తనకు దక్కిన వ్యవసాయభూమిని హుస్నాబాద్ తహసీల్దార్ ధరణిలో కనబడకుండా మాయచేసి ఇతరులకు భూమిని కట్టబెట్టిన వైనంపై హుస్నాబాద్ పట్టణంలోని ఆరెపల్లికి చెందిన కాలువల ఎల్లయ్య అనే వ్యక్తి గురువారం నాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగి కాల్చుకుని చస్తానంటూ అల్టిమేటం ఇచ్చిన వైనం చోటుచేసుకుంది.ఆరెపల్లికి చెందిన కాలువల ఎల్లయ్య తల్లికి చెం కాలువ లచ్చమ్మకు చెందిన ఒక పాలు 5ఎకరాల 26గుంటల భూమి తన తల్లిగారింటికి ఇల్లూటం రావడంతో ఇట్టి భూమిని తన తండ్రి మల్లెత్తుల ఎర్ర మల్లయ్య తన కూతురు పేరిట వాటాను అందించారు.ఇట్టి భూమని లచ్చమ్మ తన కుమారులైన కాలువల మల్లయ్యకు ఎకరా 35గుంటలు,లాగే కాలువల మైసయ్యకు ఎకరా 36గుంటలు,కాలువల ఎల్లయ్యలకు ఎకరా 35గుంటల భూమిని వారసత్వంగా అప్పగించింది.అయితే ఈ విషయంలో 1990లో లచ్చమ్మ పెద్ద,చిన్న తండ్రి కుమారులు వారత్వంగా ఈ భూమి తమకు దక్కుతుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.దీంతో 1995లో ఈ భూమి విషయంలో కరీంనగర్ జిల్లా న్యాయ స్థానంలో లచ్చమ్మకు చెందిందిగా తీర్పును ఇస్తూ డిగ్రీ ఇచ్చారు.డిగ్రీ అనంతరం లచ్చమ్మ కుమారులు మల్లయ్య,మైసయ్య,ఎల్లయ్యలు విరాసత్ చేయించుకున్నారు.ఈ విషయంలో ఇటీవల పది రోజుల క్రితం హుస్నాబాద్ తహసీల్ కార్యాలయంలో ధరణిలో వీరికి పట్టాపహణీలు కనబడకుండా చేసి ఇదే స్థానంలో ధరణిలో మల్లెత్తుల లక్ష్మయ్య,మల్లెత్తుల ఎల్లయ్య,మల్లెత్తుల సిద్దయ్య పేర్లు కనిపించచడంతో హథీషుడైన కాలువల ఎల్లయ్య దిగ్భ్రాంతికి గురై హుస్నాబాద్ ఆర్‌డివో,జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనూ ఫిర్యాదును సైతం చేశారు.గురువారంతహసీల్ కార్యాలయంలో తన భూమి సంగతేందని ఆందోళన చేసి తనకు చావే శరణ్యమని న్యాయం చేయా లని వేడుకున్నారు.ఇందతా హుస్నాబాద్ కార్యాలయంలో పన చేస్తున్న కొందరు ధరణిలో మాయ చేసి తమను మోసం చేసి తమ స్థలాన్ని ఇతరులకు రిజిష్టర్ చేసారని వాపోతున్నారు.ఇదే కాకుండా విలువైన తమ భూమిపై కన్నేసిన కొందరు రాజకీయనేతలు సైతం వారికి అండగా నిలుస్తూ తమ మద్దతును ఇస్తున్నారని వాపోతున్నారు.ఇందులో ప్రముఖులు కూడా ఉన్నారంటూ కాలువల ఎల్లయ్య ఆరోపిస్తున్నారు.ఈ విషయంలో తమకు జరిగిన అన్యాయంపై అధికారులు సవరిస్తూ తన భూమిని తనకు చెందేలా చేయాలని ఎల్లయ్య డిమాండ్ చేస్తున్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఎల్లయ్య కుటుంబీకులు



ఎల్‌ఓసిలు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ఎల్‌ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామానికి చెందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి చెక్కులను అందచేశారు. గ్రామానికి చెందిన లక్ష్మికి 49వేలు, అనితకు 1 లక్ష, బేబి నాయమోనికి 24వేల విలువ గల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందని గుర్తుచేశారు.కార్యక్రమంలో ఎంపిపి కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు,వవ అతిమ్యాల్ సర్పంచ్ నర్సింలు, నాయకులు గుండన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెళ్లికి పుస్తె మెట్టెల పంపిణీ



పుస్తెమెట్టెలు అందజేసిన విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ దృశ్యం

**మనూర్, మే 4, ప్రభాతవార్త:** పేదింటి అమ్మాయి పెళ్లికి పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ తన వంతు సహకారం అందించారు. ఇంటికి పెద్దన్నగా వ్యవహరిస్తూ పెళ్లి కూతురుకు స్రవంతి పెస్తె మెట్టెలు అందించారు. మండలంలోని బెల్లాపూర్ గ్రామానికి చెందిన కిష్టన్న గత ఆరు నెలల క్రితం ఆనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోయాడు. పేదలు కావడం, కిష్టన్న కూతురు వివాహం ఖాయం కావడంతో కిష్టన్న భార్య జర్జమ్మ, తనయుడు నవీన్‌లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామానికి చెందిన బేగరి శంకర్ ద్వార విషయం తెలుసుకున్న మాజీ కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విగ్రం శ్రీనివాస్‌గౌడ్ పెళ్లికూతురుకు పుస్తె మెట్టెలు, పెళ్లి చీర, వివాహ భోజనాలకు బియ్యం కానుకలుగా అందచేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అంజగౌడ్, పొట్టి ప్రవీణ్‌కుమార్, శంకర్ గౌడ్,జ్యోతి లింగం, మహేష్‌గౌడ్, కృష్ణగౌడ్, నాగరాజ్ పాల్గొన్నారు.

## డోవూర్‌లో ముగిసిన సప్తహా భజనలు



డోవూర్‌లో సప్తహా ముగింపును పురష్కరించుకుని బోనాలను ఊరేగిస్తున్న దృశ్యం

**మనూర్, మే 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డోవూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో గత వారం రోజుల క్రితం ప్రారంభించిన సప్తహా భజన కార్యక్రమాలు గురువారంతో ఘనంగా ముగిసాయి. ఆలయంలో రౌండ్ ద క్లాక్‌గా గ్రామస్థులు వంతుల వారిగా భజనలు చేశారు. సప్తహా ముగింపును పురష్కరించుకుని గురువారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు కలిశాలతో గ్రామ కడలికి చేరుకుని సామూహికంగా భజనలు చేస్తూ, భక్తి పాటలను ఆలపిస్తూ ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ప్రసాద వితరణ (అన్నదానం) చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇట్టే నరసమ్మ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ తల్లికి నక్షత్ర హారతి

**-కొనసాగుతున్న 7వారాల జాతర**



బోరంచలో నల్ల పోచమ్మతల్లికి నక్షత్ర హారతి ఇస్తున్న అర్చకుల దృశ్యం

**మనూర్, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో 7 వారాల జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ వారమైన గురువారం ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా ఆలయ నిర్వాహకులు క్యూ లైన్‌లను ఏర్పాటు చేశారు. ఆలయానికి ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు చేరుకుని ఆలయ అర్చకులు మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా ఎస్ఐ లక్ష్మణ్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గెండు పోటులో ప్రధానోపాధ్యాయులు మృతి

**జహీరాబాద్, మే 4, ప్రభాతవార్త:** మండలంలోని గడక్ తండా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీరాబాద్ పట్టణానికి చెందిన ఎబినేజర్ బుధవారం రాత్రికి గుండె పోటుతో కానరాని లోకాలకు చేరిపోయారు. గురువారం ఉదయం ప్రధానోపాధ్యాయులు గుండె పోటుతో తిరిగిరాని లోకాలకు చేరిపోయిన విషయం పట్టణంలో దహనంలా వ్యాపించడంతో నియోజకవర్గంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, స్నేహతులు, బంధువులు ఆదర్శ్‌నగర్‌లోని నివాసానికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఎబినేజర్ గృహానికి చేరుకుని పార్థీవ దేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించి కుటుంబ సభ్యలను పరామర్శించారు. గురువారం ప్రధానోపాధ్యాయులు ఎబినేజర్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు.